## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:49 | శుక్రవారం, సెప్టెంబర్ 12, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




హయత్‌నగర్ వద్ద జాతీయ రహదారిపై నిలిచిన వర్షం నీరు

# హైదరాబాద్ శివారులో కుండపోత వర్షం..

హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు కుండపోత వర్షం కురిసింది.

**విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్**

భారీ వర్షానికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీవైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

పేజి 2లో ▶




# శంషాబాద్–చెన్నై బుల్లెట్ ట్రైన్..

## ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్..!

= తెలంగాణకు రీజినల్ రింగ్ రైల్ ముఖ్యం
= గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా ఫ్యూచర్ సిటీ నుంచి రైల్వే లైన్
= భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రెడీ చేయాలె
= పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్ తో పోలిస్తే కొత్త లైన్‌తో దూరం కూడా తగ్గుతుందని చెప్పారు. ఇవాళ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానం చేస్తూ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని అన్నారు.

రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. వికారాబాద్-కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పేజి 2లో ▶

## గొర్రెల పంపిణీ కుంభకోణంలో బాధితులకు ఈడీ నోటీసులు



2లో

## పాఠశాలలో పదోతరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి



2లో

## సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవం నిర్వహించాలి: కూనంనేని

2లో

## అన్ని హామీలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం



2లో

## రేషన్ కార్డుల మార్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం

- 96 శాతం కుటుంబాలకు ఈ-కేవైసీ పూర్తి: మంత్రి నాదెండ్ల మనోహర్
- త్వరలో ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- దరఖాస్తు చేసుకున్న వారికి డిసెంబరులో పోస్టు ద్వారా కొత్త కార్డులు
- పోర్టబులిటీతో ఏ రేషన్ దుకాణంలోనైనా సరుకులు
- దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు




2లో

# 'నీటి నిర్వహణతోనే నీటి భద్రత'

- సీఎం నారా చంద్రబాబునాయుడు
- రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి రాకూడదు : సీఎం.
- ఒక ఏడాది వర్షాలు తగ్గినా, ఇబ్బందులు రాకుండా చర్యలు.
- రాష్ట్రంలో ప్రస్తుత జలాశయాల్లో 1,031 టీఎంసీల నీటి నిల్వలు.
- 38,457 చెరువులు నింపేలా చర్యలు.
- ప్రాధాన్య ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలి.
- రెండు ఏళ్లలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి.
- భూగర్భ జలాల సమాచారం కోసం కొత్త సెన్సార్లు.



2లో

# 'నీటి నిర్వహణతోనే నీటి భద్రత'

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి తలెత్తకూడదని, అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల నుంచి వరద జలాలు రాకపోయినా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ, సమర్థ నీటి నిర్వహణతో ఎక్కడా నీటి సమస్య ఉత్పన్నం కాలేదని సీఎం తెలిపారు. జలవనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో సీఎం మాట్లాడుతూ,



రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా, ఇప్పటివరకు 1,031 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 79 శాతం నీరు నిల్వ ఉందని, సెప్టెంబర్ మొదటివారానికే ఈ స్థాయికి నిండాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 38,457 చెరువులకు గాను, 32,642 చెరువులను ఇంకా పూర్తిగా నింపాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ చెరువులు వీలైనంత త్వరగా నింపగలిగితే హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలోని 89,117 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రూ.6,518 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాధాన్య ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని, రూ.1,686 కోట్లతో చేపట్టిన శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని, ఇందుకోసం ఈ ఏడాది వెయ్యి కోట్లు, వచ్చే ఏడాది మరో వెయ్యి కోట్లు ఇస్తామని సీఎం తెలిపారు. వంశధార, నాగావళి, చంపావతి నదులను అనుసంధానిస్తూ వాటర్ నెట్వర్క్ను ఏర్పాటు చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు.

వరికపూడిసెల ఫేజ్ 1లో మిగిలిన అన్ని పనులు పూర్తి చేసి 24,900 ఎకరాలకు నీరిచ్చేందుకు సిద్ధం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. గతేడాది కన్నా ఈ ఏడాది రాష్ట్రంలో 1.25 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగాయని, వాటిని పెంచేందుకు ఫామ్ పాండ్స్, చెక్ డ్యామ్ల నిర్మాణం వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూగర్భ జలాల సమాచారం రియల్ టైమ్లో తెలుసుకునేందుకు వచ్చే 3 నెలల్లో కొత్త సెన్సర్ల ఏర్పాటు పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అన్ని హామీలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

- సూపర్ సిక్స్ హామీలన్నీ సూపర్ హిట్ గా అమలు చేస్తున్నాం : కొలుసు పార్ధసారధి.
- అనంతపురం 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభ విజయవంతం.
- అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని ముంచిన గత ప్రభుత్వం.
- వితంతువులకు వితంతు పింఛన్లు మంజూరు.
- వివిధ పథకాలను ప్రస్తావించిన మంత్రి.

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల్లోనే 'సూపర్ హిట్'గా అమలు చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" సభ విజయవంతం అవ్వడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం మోగిస్తున్న విజయదుందుభిని తట్టుకోలేక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అక్కసుతో చేసే విమర్శలలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు.

రాష్ట్ర సచివాలయంలో గురువారం పాత్రికేయులతో మాట్లాడిన మంత్రి, ఇచ్చిన ఏ ఒక్క హామీని గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయకపోగా, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడంలోనే నాలుగైదు నెలలు గడిచిపోయాయని, మిగిలిన ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను అన్నింటినీ విజయవంతంగా అమలు చేశామని తెలిపారు.

తమ ప్రభుత్వం ఏ ఒక్క పింఛన్ను తొలగించలేదని, గతంలో ఉన్న పింఛన్లనే కొనసాగిస్తూ, పింఛన్ల రూపంలో గత ప్రభుత్వం నెలకు రూ.1400 కోట్లు వెచ్చిస్తే, తాము రూ.2,746 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అలాగే, గతంలో రైతు భరోసా పథకం కింద రూ.7 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ పథకం కింద ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పి, తొలి విడత సొమ్మును 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

అమ్మఒడి పథకం కింద గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే ఆర్థిక సహాయాన్ని అందజేస్తే, తమ ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం కింద కుటుంబంలోని విద్యార్థులందరికీ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద 67 లక్షల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు.

'దీపం-2' పథకం కింద దాదాపు కోటి మందికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, 'స్త్రీ శక్తి' పథకం కింద 2.6 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి తెలిపారు. అలాగే, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే 6-7 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,672 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి 5.50 కోట్ల మంది ఆకలి తీర్చామని చెప్పారు. గత ప్రభుత్వం 17 వైద్య కళాశాలల నిర్మాణాలను ప్రారంభించినా, కేవలం 7 కళాశాలల నిర్మాణాలకే కాంట్రాక్టులు కుదుర్చుకుని, రూ.1282 కోట్లు ఖర్చు చేసి, అందులో రూ.689 కోట్లు బకాయిలు పెట్టారని, ఆ సొమ్మును కూడా నాబార్డు నుండి అప్పుగా తీసుకున్నారని విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం పిపిపి విధానంలో ఈ వైద్య కళాశాలల నిర్మాణాలను చేపట్టి, ప్రజలపై వడ్డీ భారం పడకుండా చూసిందని వివరించారు.

## రేషన్ కార్డుల మార్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డుదారులకు పారదర్శకంగా బియ్యం, ఇతర సరుకులను పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గురువారం నాడు కానూరులోని సివిల్ సప్లైస్ భవన్లో పాత్రికేయులతో మాట్లాడుతూ, నూతన సాంకేతికతతో కూడిన క్యూఆర్ కోడ్ ఉన్న స్మార్ట్ రైస్ కార్డులను గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇంటి వద్దకే కార్డులను అందజేస్తున్నామని చెప్పారు.నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నామని, ఈ నెల 15 నుంచి అన్ని జిల్లాల్లో ఈ పంపిణీ జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. దేశంలో 96.5 శాతం ఈ-కేవైసీ పూర్తి చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. స్మార్ట్ కార్డుల్లో కొన్ని తప్పులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అయితే అవి ఈ-కేవైసీ, ఆధార్ ఆధారంగా ముద్రించబడినవని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్ల ఈ తప్పులు జరిగాయని వివరించారు.రేషన్ కార్డులో మార్పులు చేసుకోవడానికి అక్టోబర్ 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి అన్నారు. వచ్చే వారం నుంచి మన మిత్ర యాప్లో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. నవంబర్ 1 నుంచి రూ. 35 నామినల్ ఫీజు చెల్లించి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పోస్టల్ శాఖ ద్వారా రిజిస్టర్ పోస్టులో ఇంటికి పొందవచ్చని తెలిపారు. అక్టోబర్ 31 వరకు మాత్రం ఉచితంగా నిర్దేశించిన ప్రాంతాల్లో స్మార్ట్ కార్డులను అందజేస్తామన్నారు.వరుసగా మూడు నెలలు రేషన్ తీసుకోకుంటే కార్డు రద్దవుతుందని, ఆ తర్వాత సచివాలయాలకు వెళ్లి సరైన సమాచారం ఇస్తే మళ్లీ కార్డు యాక్టివేట్ అవుతుందని మంత్రి చెప్పారు. 890 కార్డుల రద్దుకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, స్థానిక తహశీల్దార్ పరిశీలించిన తర్వాత అర్హత ఉంటే పునరుద్ధరిస్తామని తెలిపారు.రాష్ట్రంలో 4.42 కోట్ల మందికి ప్రతి నెలా రేషన్ సరఫరా చేస్తున్నామని, దీపం పథకం కింద 97.59 లక్షల మందికి తొలి విడతలో గ్యాస్ సిలిండర్లు అందించామని మంత్రి తెలిపారు. రైస్ కార్డు ఉన్న అందరినీ అనుసంధానం చేసి ఉచితంగా గ్యాస్ అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 5 కేజీల సిలిండర్ల నుంచి 14.5 కేజీల సిలిండర్లను కూడా అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

## శంషాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్.. ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్..!

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు.

వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు.

కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు.

## హైదరాబాద్ శివారులో కుండపోత వర్షం..

మొదటిపేజీ తరువాయి

**పోలీసులు ట్రాఫిక్ను నియంత్రిస్తున్నారు.**

**గంటల వ్యవధిలో 13సెం.మీ వర్షం**

మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్-హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్ను తొలగించారు.

## గొర్రెల పంపిణీ కుంభకోణంలో బాధితులకు ఈడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు మేర మోసం చేసినట్టు ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది.

## సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవం నిర్వహించాలి: కూనంనేని

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. దానిని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని జరపాలని అప్పట్లో కేసీఆర్ అన్నారని, కానీ, అధికారంలోకి రాగానే సమైక్యతా దినోత్సవం పేరుతో నిర్వహించారని గుర్తు చేశారు. 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటం మొదలైందన్నారు. ఆ పోరాటంలో పోరాడిన వారి విగ్రహాలతో మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రకటన




ఈ ఫోటోలోని వ్యక్తి, సంస్థను మోసగించిన సొత్తుతో పరారీలో వున్నారు. ఆచూకీ తెలిపిన వారికి 1,00,000/- బహుమతి ఇవ్వబడును.

చింతలపూడి పోలీస్ స్టేషన్

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్:

S.I - 9440796675

C.I - 9440796674

DSP - 9440796626

# కుల బహిష్కరణ సంఘటనను ఉద్దేశించి సామాజిక అంశాలు,పౌర హక్కులు,పోలీస్ చట్టాలపై అవగాహన

- జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్

**జగిత్యాల సెప్టెంబర్ 11 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పౌర హక్కులు,సామాజిక అంశాలు, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఈ రోజు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని కల్లెడ గ్రామములో జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ ఆద్వర్యం లో రూరల్ తహసీల్దార్ తో కలిసి అవగాహన కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగినది.

**ఈ సందర్భంగా సి.ఐ**



**మాట్లాడుతూ....**

మన రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందని వాటి విలువలను కాపాడుకుంటూ అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సామాజిక వివక్ష, కుల వివక్ష,మత వివక్షను నివారించాల్సిన అవసరం ఉంది అన్నారు.ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల గౌరవం చూపుతూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.కులం, మతం,లేదా లింగం ఆధారంగా వివక్ష చూపడం చట్టవిరుద్ధమని,ఇటువంటి చర్యలకు కఠిన శిక్షలు ఉంటాయని, శిక్షలకు సంబందించిన చట్టాల్లో వున్నా సెక్షన్స్ ను ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా సి.ఐ సమాజంలో ఎదురయ్యే సమస్యలు,నేరాలు,చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన విషయాలను వివరిస్తూ, అందరు ఐకమత్యం ఉండాలని గ్రామస్తులకు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ ఎస్.ఐ సదాకర్,రూరల్ ఎంఆర్ఓ %ఖ%. వరందన్,ఆర్ ఐ లు భూమన్న, షాంసుద్దీన్ గ్రామస్తులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా మరియు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:11 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. పాల్వంచ నవభారత్%ఖావీ% ఇంజినీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు,జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు




దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు మత్తుకు బానిస అవడానికి అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం చెడు స్నేహితులు సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని సూచించారు గంజాయి డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు అదే విధంగా విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ నకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలుగా అమాయకుల ఖాతాల్లో నుండి నగదును కాజేస్తున్నారని ఎప్పటికప్పుడు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగియుండి తమ చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహనా కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు పాల్వంచ ఎస్సై సుమన్ కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయాలి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.11) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్: –**

ప్రభుత్వం నుంచి రావాల్సిన రైతు రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయాలని గురువారం రోజున రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రైతులు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట 2 వ రోజు రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు.రైతు రుణమాఫీ పథకం రాక అనేక ఇబ్బందులు పడు తున్నామని రైతులు చెప్పారు.రైతు రుణమాఫీ నిధులు ఇప్పించాలని జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేసిన పట్టించుకోకపోవడంతో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించామని పేర్కొన్నారు.రుణమాఫీ నిధుల



విషయమై జిల్లా అధికారులకు తెలియజేస్తామని, రిలే నిరాహార దీక్షలు విరమించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన రైతులు పట్టించుకోలేదు.ప్రభుత్వం రుణమాఫీ నిధులు విడుదల చేసే వరకు తమ దీక్ష కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రైతులు జై జవాన్,జై కిసాన్,రైతుల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు.రైతులకు మద్దతుగా బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,మారం లక్ష్మారెడ్డి,రేసు లక్ష్మారెడ్డి,సహకార బ్యాంకు డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి,చిలకమర్రి మహేష్,బిఆర్ఎస్ పార్టీ ఘట్ కేసర్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి,బొడిగె శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటిసీ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కోమ్మిడీ శోభ దామోదర్ రెడ్డి,ఎల్సాని ఐలయ్య యాదవ్,కోట్టి గోపాల్ రెడ్డి,బిక్షపతి గౌడ్,మాజీ సర్పంచ్ రమేష్,పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయి రెడ్డి,బొక్క విష్ణువర్ధన్ రెడ్డి,బొక్క కృష్ణారెడ్డి,సురేందర్ రెడ్డి,మచ్చేందర్ రెడ్డి,గడిల సంజీవరెడ్డి,రిలే నిరాహార దీక్ష సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళాలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట డివిజన్ మాతాజీ నగర్ లో 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి.సురభి వాణి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం. నాడు ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు మాట్లాడుతూ. తన నియోజకవర్గంలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారని. ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేసేందుకు తనవంతు సహాయంగా వారికి శిక్షణ ఇప్పించి తమ సొంత నిధులతో కుట్టుమిషన్లు అందించడం జరుగుతుందని. ఇప్పటికే నియోజకవర్గంలో 2000 మందికి పైగా అందించామని ఇకముందు కూడా ప్రతి సంవత్సరం శిక్షణ ఇప్పించి వారికి కుట్టు మిషన్లు అందించే దిశగా కృషి చేస్తున్నామని. ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న ఖార్డ్ సంస్థ అధినేత



సుమన్ మంజులత దంపతులను అభినందించారు. వారికి శిక్షణ అందించి సరైన నైపుణ్యం అందిస్తున్నందుకు వారు చేసే సేవా కార్యక్రమాలకు అభినందిస్తున్నానని అన్నారు.అలాగే మహిళలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని . ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తనని నేరుగా సంప్రదించవచ్చని గుర్తు చేశారు. అదేవిధంగా సురభి వాణి దేవి మాట్లాడుతూ మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని ఖార్డు సంస్థ అధినేతలు మంజులత దంపతుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్.జనరల్ సెక్రెటరీ నరేష్ ..మహిళ ప్రెసిడెంట్ సునీత ,మాతాజీ నగర్ సీనియర్ నాయకులు గంగారం.తదితరులు పాల్గొన్నారు.

# మేనఅల్లుడు చేతిలో మేనత్త హత్య

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 12:**



వెంకటాపురం మండలంలోని వీఆర్కే పురం పంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామంలో గురువారం దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ తగాదాల నేపథ్యంలో మేనఅల్లుడు కొండ గొర్ల విజయ్ (35), తన మేనత్త ఎల్లక్క (55)పై కత్తితో దాడి చేసి హతమార్చాడు. ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఈ హత్యపై గ్రామంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# పల్లెలు మురువంగా..అభివృద్ధి అద్భుతంగా

- పల్లె దావకాన ను ప్రారంభించిన
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 11 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (హెల్త్ సబ్ సెంటర్)కార్యక్రమంలో



భాగంగా 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పల్లె దావకానాను ప్రారంభించి,రామాలయం కళ్యాణ మండపం లో గీతా కార్మికులకు 72 మందికి 100 శాతం సబ్సిడీ తో కాటమయ్య కిట్లను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ బీర్ పూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 5 లక్షల 80 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ప్రమోద్,కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునీత,డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్,ఎంపీడీవో భీమేష్,మహంకాళి రాజన్న,గౌడ సంఘం అధ్యక్షుడు రామచంద్రం గౌడ్, మండలనాయకులు, ప్రజలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 11**



గురువారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు భీమదేవరపల్లి మండలంలోని భీమదేవరపల్లి, వంగర, ముల్కనూర్, మాణిక్య పూర్, ముత్తారం, కొప్పూర్, మల్లారం గ్రామాలలోని 6 ఉన్నత పాఠశాలలు, 17 ప్రైమరీ పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి 65 మంది మధ్యాహ్న భోజన కార్మికుల మరియు స్కావెంజర్స్ కు చీరలను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా అందించారు. చీరలను ట్రస్టు నిర్వాహకులు స్వయంగా పాఠశాలకు వెళ్లి ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి యం సునీత రాణి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అతిపెద కుటుంబాలకు చెందినవారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై మమకారం చే వర్షం,ఎండ, తేడా లేకుండా సూచి, శుభ్రతతో రుచికరమైనటువంటి ఆహారము వండి విద్యార్థులకు పెడుతున్నారని, వీరికి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు చీరలు అందించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కర్ రెడ్డి, వి వసంతారావు, బి శంకర్,,, ఈ సురేందర్,, వి ప్రియదర్శిని మరియు వంట కార్మికులు,స్కావెంజర్స్ పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ లను అభినందించి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

- మార్కెట్ చైర్మెన్ సుకినే సంతాజీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.

**జనసముద్రం న్యూస్ 11 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**



హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ,వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి,డైరెక్టర్ లను అభినందించి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర రవాణా బీసీ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృత్ఞతలు తెలుపుతూ రైతు ప్రయోజనాలే ప్రధానంగా పనిచేయడంతో పాటు 24 గంటలు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి పలు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతన్నల కోసం లారీ డ్రైవర్ గా మారిన పోలీస్ కానిస్టేబుల్..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో యూరియా కోసం రైతులు కల్వల గ్రామంలో వేచిచూస్తున్నారు..కేసముద్రం కు యూరియా లోడ్ తో వచ్చిన లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీ తోలే పరిస్థితిలో లేడు..కల్వల గ్రామంలో కర్షకుల కష్టాలు .. పోలీస్ కానిస్టేబుల్ ను కదిలించాయి.., సకాలంలో యూరియా రైతులకు అందించాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పడుతున్న తపన, కష్టం .. కానిస్టేబుల్ కళ్ళముందు కదిలింది.వెంటనే కేసముద్రం పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూకోట్ ఆపీసర్, కానిస్టేబుల్ అలీమ్ తానే లారీడ్రైవర్ గా మారిపోయాడు..స్టీరింగ్ చేతపట్టి యూరియా లోడ్ లారీని నేరుగా కల్వల గ్రామానికి చేర్చారు.తమ కోసం యూరియా లోడ్ లారీతో వచ్చిన కానిస్టేబుల్ ను కర్షకులు అభినందనలతో ముంచెత్తారు..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్, కానిస్టేబుల్ అలీమ్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు.

# క్రీడాకారులకు బహుమతులు అందజేసిన పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యా ఆనంద్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.11) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్: -**

69 ఎస్ జి ఎఫ్ జోనల్ లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేయడానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ తోపాటు టీం రేవంత్ సభ్యులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ యాదాద్రి పార్క్ లో 69 ఎస్ జి ఎఫ్ జోనల్ లెవెల్ టోర్నమెంట్స్ కం సెలక్షన్ కబడ్డీ అండర్ 14 అండర్ 17 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఆర్గనైజ్డ్ బై ఎస్ జి ఎఫ్ ఘట్కేసర్ జోన్.ఈ టోర్నమెంట్స్ కబడ్డీ క్రీడల ముగింపు మరియు బహుమతి ప్రధానం. ముఖ్యఅతిథిగా పోచారం మున్సిపల్ కమిషనర్





నిత్యానంద్ తోపాటు రాష్ట్ర నాయకులు టీం రేవంతన్న సభ్యులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని కబడ్డీ పోటీలలో అండర్ 14 బాయ్స్ అండ్ 14 గర్ల్స్ అండర్ 17 బాయ్స్ అండ్17 గర్ల్స్ విజేతలకు బహుమతులు అందజేశారు.బెస్ట్ రైడర్కు ప్రోత్సాహకంగా 1000/ రూపాయల నగతులను అందజేశారు.బహుమతులు పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ యాదాద్రి పార్కులో అండర్ 14 అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ పోటీలలో 120 టీములు పాల్గొంటున్నారని తెలిపారు.ఒక్కరోజులో పాల్గొన్న టీంలను వారి ఆటల నైపుణ్యాన్ని బట్టి ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు జోనల్ సెక్రెటరీ పిడి కొంద్రముల పిడి శివరాం విద్యాసాగర్ బోడుప్పల్ పీడీ పిఈటి మల్లేష్ విజయ్ పిఈటి యాదలక్ష్మి పిడి లక్ష్మి పిడి సుధాకర్ పిఈటి గందమాల రాకేష్ గౌడ్ క్రీడాకారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిజిటల్ భోధనపై కాంప్లెక్స్ సమావేశం.

- ప్రాథమికోన్నత స్థాయి ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం.



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు కోరుట్ల,కథలాపూర్ మండలాల ప్రాథమికోన్నత స్థాయి ఇంగ్లీష్ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. సమావేశంలో డిజిటల్ లైబ్రరీ ల వినియెగం,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు,సబ్జెక్ట్ ల వారి సామర్థ్యాలు,ఇంగ్లీష్ చదవడం,రాయడం, వాక్యాల నిర్మాణము,పదజాలం కూర్పు గురించి రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ధరందిప్,హరనాథ్,సంజీవ్ రెడ్డిలు ప్రధానోపాధ్యాయు వి.గంగాధర్, ఉపాధ్యాయులు, సి.ఆర్.పి లు పి.గంగాధర్,జ్యోతిలు పాల్గొన్నారు.

# న్యాయశాఖ ఆధ్వర్యంలో మెగా లోకాదాలత్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.11) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

న్యాయశాఖ ఆధ్వర్యంలో మెగా లోకాదాలత్ ఈనెల 13వ తారీకు శనివారం రోజు నిర్వహించబడును.కావున కేసులలో రాజీల కోసం ప్రయత్నం చేసేవారు మరియు అడ్మిషన్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నవారు అట్టి కేసులను క్లోజ్ చేసుకోవడానికి ఇది ఒక సువర్ణ అవకాశం కావున అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలరని ఘట్కేసర్ ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:11 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగ బాబు క్యాంప్ కొత్తగూడెం లో ఉన్న భవిత సెంటర్ లో మూగ చెవిటి పిల్లలకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరంను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏం రాజేందర్ మాట్లాడుతు వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు లక్ష్యాన్ని సాధించడంలో ఉన్నత శిఖరాలను



అధిరోహించడంలో వైకల్యం అడ్డురాదని తెలిపారు దివ్యాంగులకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కులను పొందుపరిచారని తెలిపారు అంగవైకల్యం వారికి శాపం కాదని ప్రభుత్వం వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగ న్యాయమూర్తి తెలిపారు దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించేలా చూడాలని అలా స్వతంత్రంగా జీవించగలిగి నప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందని అన్నారు ముగ్గురు బదిరి పిల్లలకు వినికిడి పరికరం ను డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహాయం తో న్యాయమూర్తి పిల్లలకు ఇచ్చారు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇ ఎన్ టీ స్పెషలిస్ట్ డాక్టర్ షఫీన్ మెడికల్ ఆఫీసర్ స్టాఫ్ నర్స్ పిల్లలకు వైద్య సదుపాయం ను అందించారు ఈ కార్యక్రమంలో డి ఎం ఎం హెచ్ జయలక్ష్మి డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన ఎంఈఓ బాలాజీ కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ భవిత సెంటర్ సిబ్బంది స్టాఫ్ నర్స్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచితంగా పశువైద్య శిబిరాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 మెట్టుపల్లి:**



మెట్టుపల్లి మండలం ఆరపేట గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా పశువైద్య పశుసంవర్ధక శాఖ మరియు పశువైద్య కళాశాల కోరుట్ల అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్, మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు, పొదుగు వాపు వ్యాధి మరియు అనారోగ్యం ఉన్న గొర్రెలు, మేకల్లో చికిత్స అందించడం అలాగే పేడ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమం లో మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుష్మ, ప్రొఫెసర్లు డాక్టర్ సునీల్ ఆనంద్, డాక్టర్ విశాల్, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికాంత్ పశువుల్లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, రమాదేవి,ఆఫీస్ సబర్డినేట్ దిలీప్,మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు పాల్గొన్నారు.

# "ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య" గారు.

**జనసముద్రం న్యూస్ (సెప్టెంబర్ 11) చేవెళ్ల నియోజకవర్గం**

చేవెళ్ల పట్టణంలోని ఈశ్వరి బ్యాంకెట్ హాల్ లో చేవెళ్ల మండలానికి సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను మరియు మొయినాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మొయినాబాద్ మండలానికి సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన స్థానిక శాసనసభ్యులు "శ్రీ కాలే యాదయ్య" గారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ... "ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు. ఒక విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందన్నారు.






బోధన వృత్తి అంటే కేవలం పాఠాలు చెప్పడం మాత్రమే కాదు, మంచివాడిగా, మంచి పౌరుడిగా తీర్చిదిద్దడమే అసలు లక్ష్యం. మన జీవితాల్లో తల్లిదండ్రుల తర్వాత గౌరవం పొందవలసిన వారు ఉపాధ్యాయులు. తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యార్థుల భవిష్యత్తుకు కట్టుబడి ఉందన్నారు. అలాగే ఎమ్మెల్యే గారు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యా రంగ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉన్న వారిని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

**జనసముద్రం( సెప్టెంబర్ 11) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల**



కేంద్రంలోని అశ్విని హాస్పిటల్లో బిజెపి సీనియర్ నాయకులు 71వ బూత్ అధ్యక్షుడు నరసయ్య గారిని మరియు బాక్రుపల్లి తండా గ్రామానికి చెందిన కార్యకర్త జోహార్ గారి తండ్రి గారు అనారోగ్యంతో ఇటీవల హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు మరియు వీర్నపల్లి మండలానికి చెందిన సీనియర్ కార్యకర్త భూత వినోద్ గారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు నేడు వీరందరినీ బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గారు వారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి మండల అధ్యక్షులు రేపక రామచంద్రం మరియు ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్ పట్టణ అధ్యక్షులు గంట బాలు మరియు బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్ మరియు మానుక కుమార్ కిరణ్ అజ్మీర గణేష్ నాయక్ జవహర్ చందుపట్ల రామ్ రెడ్డి వంగల రాజ్ కుమార్ మహిళా నాయకురాలు శ్రీమతి స్రవంతి ఎస్సీ సెల్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి తదితరులు ఉన్నారు

# సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.11) జనసముద్రం న్యూస్**




భూదాన్ పోచంపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు మరియు స్పెషల్ ఆఫీసర్స్,గ్రామ పాలన అధికారులు,వార్డు ఆఫీసర్స్,ఎలక్ట్రిసిటి,ఆర్డబ్ల్యూఎస్ ఇతర అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దసర, దీపావళి పండుగలు వస్తున్న సందర్భంగా గ్రామాలలో స్ట్రీట్ లైట్స్,కరెంట్,తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలియజేసారు.ఈ సమావేశంలో ఎంపీడీవో,ఎంపీవో,మున్సిపల్ కమీషనర్,ఎమ్మార్వో పాల్గొన్నారు.

# ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీని వెంటనే ప్రారంభించాలి ముజాహిద్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**

జగిత్యాల జిల్లా గోదూర్ ఎక్స్ రోడ్, మెట్పల్లి లోని ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సమాజ్వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం నిరంతరం పోరాటం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కమిటీని నియమించి సంవత్సరం అయినా ఇప్పటివరకు ఫలితం కనబడలేదని మండిపడ్డారు.



**ముజాహిద్ మాట్లాడుతూ**

చెరుకు సాగు రైతులకు అపారమైన లాభాలను ఇస్తుంది. ఇప్పుడే మార్కెట్లో ఎథనాల్ ఆయిల్ . షుగర్. బెల్లం. బయో ప్రోడక్ట్స్ వంటి అనేక ఉత్పత్తులు చెరుకుతోనే తయారవుతున్నాయి. ఇది రైతులకు ప్రభుత్వానికి పెద్ద అవకాశంగా మారుతుంది. షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభమైతే 10,000 ఎకరాల్లో చెరుకు సాగు ప్రారంభమై, రైతులకు లాభం చేకూరుతుంది. ప్రభుత్వానికి సుమారు ?350 కోట్ల ఆదాయం వస్తుంది. అదేవిధంగా 80,000 మంది యువతకు ఉపాధి లభిస్తుంది అని తెలిపారు. సమాజ్వాది పార్టీ రైతుల కోసం ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది. ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభమయ్యే వరకు రైతుల కోసం మా పోరాటం ఆగదు అని ముజాహిద్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.11) జనసముద్రం న్యూస్**




ఘట్కేసర్ రెవెన్యూ పరిధి కాచివాని సింగారం సర్వేనెంబర్ 66 లో ప్రభుత్వం భూమిలో అక్రమ నిర్మాణాలను . చెక్ పెట్టిన ఎమ్మార్వో,కమిషనర్ కూల్చివేతలు ప్రారంభించారు.ఘట్కేసర్ తహశీల్దార్ రజిని,పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద తో కలిసి ప్రభుత్వ భూములలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేశారు.కమీషనర్ ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రవి,ఆర్ఐ రాజేష్ ,ప్రవీణ్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:11**

**సెప్టెంబర్ 17**

ప్రజాస్వామ్య హక్కులు సాయుధ పోరాట స్ఫూర్తితో నయా దోపిడికి వ్యతిరేకంగా తిరుగుబాటుతో పోరాటం చేసిన పోరాటయోధుల త్యాంగం చిరస్థాయిగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు సుజాతనగర్ మండలం నాయకులగూడెంలో ప్రారంభమైన పోరాట వారోత్సవాలు సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా సుజాతనగర్ మండలం నాయకులగూడెంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అమరుడు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో అయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అని పేద రైతుల భూదాస్య నిర్మూలన జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత




స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో వేలాది మంది రైతులు కూలీలు గిరిజనులు చేతిలో తుపాకీ తాటి కోడలి విల్లు బాణాలు పట్టుకుని జమీందారుల దోపిడీకి ఎదిరించారని గుర్తుచేశారు ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచబడిందని పల్లెల్లో గణనీయమైన సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు రావి నారాయణరెడ్డి మగ్దూం మొహియుద్దీన్ బద్దం ఎల్లారెడ్డి బొమ్మగాని ధర్మభిక్షం చాకలి ఐలమ్మ వంటి మహనీయ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను స్మారక కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు అది శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు అంతేకాకుండా ఈ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని పాఠ్యముషాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని రాచరికానికి నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ ఎంఐఎం పరస్పరం పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాల్లో వారోత్సవాలు ప్రారంభమయ్యాయని 17న జిల్లా రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున విలీన దినోత్సవాన్ని జరుపుతామన్నారు మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ కంచర్ల జమలయ్య వాసిరెడ్డి మురళి భూక్య దాస్రు కందుల భాస్కర్ వీసంశెట్టి పూర్ణచందర్ రావు ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు వి పద్మజ కె రత్నకుమారి జక్కుల రాములు తాళ్లూరి పాపారావు వీర్ల మల్లేష్ బొడ్డు కేశవరావు భూక్య శ్రీను అజిత్ ఎస్ విజయలక్ష్మి నాయకులు యూసుఫ్ బోయిన విజయవకుమార్ సత్యనారాయణ చారి గుత్తుల శ్రీనివాస్ మిరియాల రాము మూడ్ గణేష్ దండు నాగేశ్వర్ రావు కోమారి కృష్ణ ఈర్ల రమేష్ తాళ్లూరి ధర్మారావు బాలు రామయ్య శ్రీను రమేష్ నరేష్ మెదిని లక్ష్మీ నరసింహారావుతదితరులు పాల్గొన్నారు

# షాబాద్ మండలంలో ఘనంగా ప్రభాకర్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**



రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో చందన వెల్లి మాజీ సర్పంచ్ కోలన్ ప్రభాకర్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో %ూజూ% డైరెక్టర్ చక్కటి దేవేందర్ రెడ్డి, మండల %దీ=ూ% నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు కోలన్ ప్రభాకర్ రెడ్డి గారికి పూలదండలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు కేక్ కట్ చేయించి, సన్మానం చేసి, దీర్ఘాయుష్షు కలగాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి గారు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తి అని, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రజల మద్దతుతో మరిన్ని మంచి పనులు చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. వేడుకలో స్థానికులు, అనుచరులు, స్నేహితులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం యూరియా కోసం తప్పని తిప్పలు

**జనసముద్రం క్రైమ్ రిపోర్ట్ డిస్టిక్ ఇంచార్జ్ సెప్టెంబర్ 12**

బి ఆర్ ఎస్ యువజన నాయకులు పాముల ప్రవీణ్ హత్నూర మండలం పరిధిలోని కాసాల రెడ్డి ఖానాపూర్ కొన్యాల పన్నాల బోడపట్ల తార్కంపేట్ అన్ని గ్రామాలలో యూరియా కొరత ఏర్పడిందనీ ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు ఇంతకుముందుఉన్న ప్రభుత్వం యూరియాను రైతులకు సమయానికి అందించి వారి పంటలు బాగా పండే విధంగా గత ప్రభుత్వం యూరియాను సరఫరా చేసింది ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ యూరియాను పక్కదో పట్టిస్తుందని ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశాడు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియాను సరఫరా చేసి వారి యొక్క పంటలు బాగా పండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు



# భూదాన్ పోచంపల్లికి సీఎం తీసుకొచ్చే బాధ్యత నాది

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- భూదాన్ జయంతి వజ్రోత్సవాలకు

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.11) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-**

భూదానోద్యమానికి నాంది పలికి,పట్టుచీరల తయారీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భూదాన్ పోచంపల్లికి రాష్ట్ర ముఖ్యమంత్రిని తీసుకువచ్చే బాధ్యత నాదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.భూదానోద్యమ పితామహుడు ఆచార్య వినోబా భావే 130 వ జయంతోత్సవం గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ భువనగిరి ఎమ్మెల్యేతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా వినోబాభావే,భూదాత వెదిరే రామచంద్ర రెడ్డిల విగ్రహాలకు పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు.భూదాన్ స్తూపం వద్ద పుష్పాలు చల్లి ప్రణమిల్లారు.వినోబా ఆశ్రమంలో భూదానోద్యమ ఘట్టంకు సంబంధించిన చిత్రాలను తిలకించారు.అనంతరం గ్రామీణ పర్యాటక కేంద్రం ఆవరణలో ప్రొఫెసర్ తడక యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ సీఎం రాకకు అనుకూల వాతావరణం, సన్నివేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. వచ్చే ఏప్రిల్ 18న సీఎంను



ఇక్కడికి బాధ్యతతో తీసుకువస్తానన్నారు.100 ఎకరాల భూమిని దానమిచ్చిన రామచంద్రారెడ్డిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పోచంపల్లి ఇంకా అభివృద్ధి చెందాలని ఎక్స్పోజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇక్కడి చేనేత ఇక్కత్ చీరలను ప్రింటింగ్ చేయడాన్ని అరికట్టే ప్రయత్నం చేస్తానన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూధాన్ భూములు అక్రమార్జనకు గురికాకుండా ఉంటే పేదోనికి భూమి చెందుతుండేదని,ప్రజా ప్రయోజనాలకు వాడబడు తుండేదన్నారు. భూదాన్ బోర్డు, ఏర్పాటుకు వచ్చే ఏప్రిల్ 18న సీఎంను ఇక్కడికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు.ఈ సమావేశంలో వినోబ సేవా సంస్థల చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం మొత్తంలో భూదానం గూర్చి చరిత్రలో పేజీ ఉన్న గ్రామం పోచంపల్లి అన్నారు.ఈ గ్రామం భూధాన్ గంగోత్రి అని,వినోబా భావే తన రెండవ జన్మస్థలంగా ప్రకటించాడన్నారు.భూదాన్ బోర్డు ఉండాలని,బోర్డు ఏర్పాటుకు ఎంపీ,ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలన్నారు.నాడు వినోబా భావే



వెలిగించిన దీపం వల్లనే ఎంతోమంది పేద ప్రజలకు జీవన భుక్తి కై భూమి దానంగా లభించడం జరిగిందన్నారు.పద్మశాలి మహాజన సంఘం అధ్య క్షుడు సీత శ్రీరాములు మాట్లాడుతూ ఇక్కడ కులవృత్తులను ప్రభుత్వం ఆదుకుంటేనే పూర్వ వైభవం వస్తదన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ మాట్లా డుతూ ప్రభుత్వం తరపున ఈ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.స్థానిక వినోబా ఆశ్రమం ప్రారంభోత్సవానికి సీఎంను తీసుకురావాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తించి,పదవి విరమణ పొందిన రాచకొండ సత్తయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమానికి స్థానిక పట్టుచీరల ఉత్ప త్తిదారుల సంఘం అధ్యక్షుడు భారత లవ కుమార్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సామ మధుసూదన్ రెడ్డి,కల్లెం రాఘవరెడ్డి,పాక మల్లేష్ యాదవ్,అంబరీష్ రెడ్డి,తడక రమేష్ తో పాటు ఏలే బిక్షపతి,కొయ్యడ నరసింహ,వేషాల మురళి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం యూరియా కోసం తప్పని తిప్పలు

**జన సముద్రం క్రైమ్ రిపోర్టర్ ఇంచార్జ్ సెప్టెంబర్ 12**

హత్నూర మండలం పరిధిలోని కాసాల రెడ్డి ఖానాపూర్ కొన్యాల పన్నాల బోడపట్ల తార్కంపేట్ అన్ని గ్రామాలలో యూరియా కొరత ఏర్పడిందనీ వరిగంత దశరథ గ్రామం నస్తీపూర్ ఆవేదన వ్యక్తం చేశారు ఇంతకుముందుఉన్న ప్రభుత్వం యూరియాను రైతులకు సమయానికి అందించి వారి పంటలు బాగా పండే విధంగా గత ప్రభుత్వం యూరియాను సరఫరా చేసింది ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ యూరియాను పక్కదో పట్టిస్తుందని ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశాడు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియాను సరఫరా చేసి వారి యొక్క పంటలు బాగా పండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు



# ఆర్నకొండ అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



ఆర్నకొండ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక కార్యక్రమం యువజన నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఆర్నకొండ గ్రామ అధ్యక్షుని ఎన్నికల్లో మోదుంపల్లి మహేష్(చక్రి) విజయం సాధించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా వడ్లూరి అజయ్, ప్రధాన కార్యదర్శిగా చిలుముల మహేష్, సంయుక్త కార్యదర్శిగా చాతర్ల ప్రవీణ్, సాంస్కృతిక కార్యదర్శిగా మోదుంపల్లి ఉదయ్, ప్రచార కార్యదర్శిగా శివయ్య, కార్యవర్గ సభ్యులుగా పలువురి సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# మండల కేంద్రంలో మెగా హార్వెచ్చర్ కస్టమర్ కస్టమర్ మీట్ కార్యక్రమం

**సెప్టెంబర్ 11 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).**

గ్రామాలలోని రైతులు యాంత్రికరణ ద్వారా వ్యవసాయంలో పెట్టుబడి వ్యయం తగ్గించి లాభాలు పెంచాలనే లక్ష్యంతో ఆధునిక పరిస్థితుల్లో రైతులు యాంత్రికరణతో అధిక లాభాలు పొందవచ్చు అని మహీంద్రా ట్రాక్టర్స్ జిఎం అమర్నాథ్ అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో మహీంద్రా ట్రాక్టర్స్ షోరూం ఆధ్వర్యంలో వెంకటరమణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారం తో మెగా హార్వెచ్చర్ కస్టమర్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహీంద్రా ట్రాక్టర్స్ జిఎం అమర్నాథ్ హాజరై మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీల కొరతను నివారించేందుకు రైతులకు వ్యవసాయ వాహన, యంత్ర పరికరాలు మహీంద్రా అందుబాటులోకి తేవడం శుభపరిణామమన్నారు. తక్కువ ధరకే రైతులకు వ్యవసాయ యంత్రాలు అందడం ద్వారా




రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు. నేటి పరిస్థితుల్లో కూలీల కొరత అధిగమించడానికి రైతులు యాంత్రికలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించొచ్చు అన్నారు . మహీంద్రాలో మినీ ట్రాక్టర్లతో గుంటుక దంతే తోపాటు ఎరువులు వేసుకునే యంత్రాలు, పురుగు మందులు పిచికారి చేసుకునే యంత్రాలు, అందుబాటులో ఉన్నాయని వాటి ద్వారా కూలీల కొరత తగ్గించుకొని అధిక దిగుబడుకు సాధించి అధిక లాభాలు పొందవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో టీఎం బాలకృష్ణ, ఎంప్లాయిమెంట్ హెడ్ పాండా, క్లస్టర్ మేనేజర్ సురేష్, టీం లీడర్స్ వెంకటేష్, శ్రవణ్, రైతులు, కస్టమర్లు పాల్గొన్నారు.

# గోడుకొండ్ల గ్రామంలోని పలు దుకాణాలు జలమయం

**సెప్టెంబర్ 11 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).**



మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామలోని నాగార్జునసాగర్ హైదరాబాద్ మెయిన్ రోడ్డు మార్కెట్ పరిసర ప్రాంతాల్లో గురువారం కురిసిన వర్షానికి పట్టణంలోని వీధులన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా నాగార్జునసాగర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై ఉన్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరుతో కలిసి డ్రైనేజీ నీరు రహదారి వెంబడి ఉన్న పలు దుకాణాలలోకి రావడం వ్యాపారస్తులు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ అధికారులు ఈ సమస్యను త్వరితగా పరిష్కరించాలని గ్రామస్తులు వ్యాపారస్తులు కోరుచున్నారు

# నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన ఆముదాల రాజేందర్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.11) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామానికి చెందిన పొగాకు బాలరాజు - స్రవంతి దంపతుల కుమార్తె చిన్మయి,కుమారుడు లోహిత్ ల నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై ఆశీర్వదించిన జిల్లా బిజెపి ఓబీసీ నాయకులు ఆముదాల రాజేందర్ గౌడ్.వారితోపాటు నాయకులు ఆలేటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ర కథానాయకుడి పాటకు కొరియోగ్రఫీ జీవిత కల నెరవేరిందన్న విజయ్



అగ్ర కథానాయకుడు చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుంది. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తనకు ఆ కల నెరవేరిందని పొలాకి విజయ్ అన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న మూవీలో నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీకి సంబంధించిన ఓ పాటను చిత్రీకరించే పనిలో టీమ్ ఉంది. ఈ పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం విజయ్‌కు రావడంతో ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్‌ను పెట్టారు. చిన్నప్పటి కల..ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి స్టెప్స్ చూసి డ్యాన్స్ మీద ఇష్టం కలిగిందో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీకి వెళ్లాలి అని అనుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన పెద్ద గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక పెద్ద మలుపు. ఈ రోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి సర్, సుస్మితగారు, సాహు గారు. మీ సహకారానికి ధన్యవాదాలు. ఇది మర్చిపోలేని బహుమతి. మీకెప్పటికీ రుణపడి ఉంటాను. సమీర్ సర్ సహకారానికి కూడా ధన్యవాదాలు. ప్రతి ఒక్క డ్యాన్సర్ కల బాస్‌తో కలిసి పనిచేయడం. మా అమ్మానాన్నలకు కూడా ఆయనంటే అభిమానం. వారి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన వరకూ చేరుకున్నానని భావిస్తున్నా. చిరంజీవి సర్ మీ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. అని విజయ్ పేర్కొన్నారు. వచ్చే సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## ఐశ్వర్య ఫొటోలు వాడడానికి లేదు వాడితే కఠిన చర్యలు తప్పవన్న కోర్టు



ఇకపై ఐశ్వర్య అనుమతి లేకుండా ఆమె ఫొటోలు వాడడానికి వీల్లేదని న్యాయస్థానం ఆదేశించింది. ఐశ్వర్య ఫొటోలు దుర్వినియోగం చేయడం వల్ల ఆమెకు ఆర్థికంగా నష్టం కలిగించడమే కాకుండా ఆమె గౌరవం, ప్రతిష్ఠ ను దెబ్బతీసినట్లేనని కోర్టు పేర్కొంది. ఈమేరకు ఆమె ప్రచార, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా విడితే కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ హైకోర్టు హెచ్చరించింది. అనుమతి లేకుండా తన ఫొటోలు వాడుతున్నారంటూ ఇటీవల నటి ఐశ్వర్యారాయ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో గురువారం న్యాయస్థానం తీర్పునిచ్చింది.ఐశ్వర్య పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అందులో గుర్తించిన యూఆర్ఎల్‌లను తొలగించి బ్లాక్ చేయాలని ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లను, గూగుల్ సహా ఇతర ఎ÷-లాట్‌ఫార్మ్‌లను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. నోటీ-సులు అందిన 72 గంటల్లోపు పిటిషన్‌లో ఐశ్వర్య పేర్కొన్న యూఆర్ఎల్ బ్లాక్ చేయాలని పేర్కొంది. ఆ యూఆర్ఎల్స్‌ను ఏడు రోజుల్లో బ్లాక్ చేసేలా ఆదేశాలివ్వాలని కేంద్ర ఐటీ-, సమాచార శాఖకు కోర్టు సూచించింది. ఈ కేసులో తదుపరి విచారణ జనవరి 15న జరగనుంది. ఇక ఇదే విషయంపై ఐశ్వర్య భర్త, నటు-డు అభిషేక్ బచ్చన్ కూడా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## నేడు థియేటర్లలోకి మిరాయ్ మూవీ




'హను-మాన్' చిత్రంతో నటుడిగా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాడు తేజ సజ్జా సూపర్‌హీరో మూవీ 'మిరాయ్' తో మరోసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమా ఈ నెల 12న విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ విజువల్స్‌తో సినీ ప్రియుల్లో అంచనాలు పెంచింది. రాముడి పాత్రలో స్టార్ హీరో నటించారంటూ ప్రచారం జరగ్గా, ఏఐ సాయంతో ఆ క్యారెక్టర్ రూపొందించారని మరోవైపు రూమర్లు వచ్చాయి. -ట్రైలర్‌లో రాముడిని పూర్తిగా చూపించని చిత్ర బృందం థియేటర్లలోనే ప్రేక్షకులకు ఆ సర్‌ప్రైజ్ ఇవ్వనుంది.తనకు బాల్యం నుంచీ సోషియో ఫాంటసీ చిత్రాలంటే ఇష్టమని తేజ చెప్పాడు. నిజ జీవితంలో చేయలేని మ్యాజిక్‌ను తెరపై చూపించడంలో థ్రిల్ ఉంటు-ందని పేర్కొన్నాడు. మిరాయ్ అంటే భవిష్యత్తుపై ఆశ అని తెలిపాడు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో మంచు మనోజ్ విలన్‌గా కొత్త కోణాన్ని ఆవిష్కరించనున్నారు. శ్రియ కీలక పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్.

## నువ్వు యాక్షన్ హీరో అవుతావ్
# కార్తికేయన్‌కు తలైవా ప్రశంసలు



శివకార్తికేయన్‌పై అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించిన 'మదరాసి' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఆదరణ సొంతం చేసుకుంటోంది. తాజాగా ఈ సినిమా చూసిన రజనీ చిత్రబృందాన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలుపుతూ శివకార్తికేయన్ పోస్ట్ పెట్టారు. తాను దైవంగా భావించే తలైవా నుంచి ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సినిమా బాగుంది. నీ నటన మరో స్థాయిలో ఉంది. అద్భుతంగా నటించావు. మదరాసి నాకు చాలా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోతావు. నా దీవెనలు నీకు ఎప్పుడూ ఉంటాయి' అంటూ తన ట్రేడ్‌మార్క్ చిరునవ్వుతో రజనీకాంత్ నన్ను ప్రశంసించారు. నా దైవం నుంచి అభినందనలు అందుకోవడం ఆనందంగా ఉందని శివకార్తికేయన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన అనంతరం కోలీవుడ్ సినీ ప్రముఖులు దీన్ని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. దర్శకుడు శంకర్, లింగుస్వామి 'మదరాసి'పై రివ్యూ ఇచ్చారు.మదరాసి కథేంటంటే...తమిళనాడులో తుపాకీ సంస్కృతిని అలవాటు- చేసి సొమ్ము చేసుకోవాలనేది ఒక సిండికేట్ పన్నాగం. విరాట్ (విద్యుత్ జమ్వాల్), చిరాగ్ (షబీర్ కల్లరక్కల్) అనే ఇద్దరు స్నేహితుల్ని రంగంలోకి దించి ట్రక్కులకొద్దీ ఆయుధాల్ని తరలిస్తుంది. అవన్నీ ఓ ఫ్యాక్టరీకి చేరుతుండగా ఎన్.ఐ.ఎ.కి తెలుస్తుంది. ప్రేమ్‌నాథ్ (బిజు మేనన్) నేతృత్వంలోని ఎన్.ఐ.ఎ. ఆపాలని ప్రయత్నించినా అది సాధ్యం కాదు. దాంతో ఆయుధాలు నిల్వ ఉంచిన ఫ్యాక్టరీ మొత్తాన్ని పేల్చివేయాలనే ఒక ఆపరేషన్‌కి నడుం బిగిస్తుంది ఎన్.ఐ.ఎ. అయితే ఈ ఆపరేషన్ అంత సులభమైనదేమీ కాదు. ఒకరి ప్రాణాల్ని పణంగా పెట్టాల్సిందే. సరిగ్గా అదే సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్న రఘురామ్ (శివకార్తికేయన్)ను ప్రేమ్‌నాథ్ కలుస్తాడు. ప్రాణాల్ని ఏమాత్రం లెక్కచేయని రఘురామ్‌ని ఈ ఆపరేషన్‌లోకి తీసుకురావాలని నిర్ణయిస్తాడు. మరి ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందా? అసలు రఘురామ్ ఎవరు? అతనికి ప్రాణాలంటే లెక్కలేనితనం ఎందుకు? మాలతి (రుక్మిణీ వసంత్)తో అతనికి ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరకెక్కించారు.




## సిద్ధూ జొన్నలగడ్డ..తెలుసుకదా టీజర్ విడుదల

యువ హీరో సిద్దు జొన్నల గడ్డ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తెలుసు కదా. ఈ సినిమాకు పాపులర్ స్క్రీన్ రైటర్ కోన వెంకట్ సోదరి నీరజ కోన దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అక్టోబర్ 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను వదిలారు మేకర్స్. ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి, టాలీవుడ్ బ్యూటీ- రాశి ఖన్నా కథానాయికలుగా నటించబోతున్నారు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి యువరాజ్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు.

## నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్న సయారా




బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న సైయారా చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు- ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు. ఆషిఖీ 2, ఎక్ విలన్ వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత మోహిత్ సూరి దర్శకత్వంలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఆ అంచనాలను అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది. మొదటిరోజు నుంచే భారీ కలెక్షన్లు రాబడుతున్న ఈ చిత్రం ఇటీవల రూ.581 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టినట్లు- చిత్రబృందం యష్‌రాజ్ ఫిలిమ్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా సరికొత్త రికార్డును అందుకుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి అత్యధిక కలెక్లన్లు సాధించిన చిత్రంగా ఈ సినిమా నిలిచింది. కేవలం ఇండియాలోనే రూ.400 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించగా.. వరల్డ్ వైడ్‌గా రూ.169 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ రానుడటంతో ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

## రంగీలా రీ రిలీజ్‌ను ప్రకటించిన రామ్‌గోపాల్ వర్మ




బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ సినిమాలలో ఒకటైన 'రంగీలా' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించాడు ఆ చిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. ఈ సినిమా విడుదలై సెప్టెంబర్ 8 నాటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ 'అల్ట్రా మీడియా' ఈ సినిమాను త్వరలోనే 4కే వెర్షన్‌లో రీ రిలీజ్ చేయబోతుందని వర్మ సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. రంగీలా' సినిమా 1995లో విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో ఆమిర్ ఖాన్, ఊర్మిళ మాతోండ్కర్, జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాతోనే ఏ.ఆర్. రెహమాన్ బాలీవుడ్‌కి సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. ఈ చిత్రానికి ఆయన అందించిన పాటలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అయితే ఈ సినిమా మళ్లీ థియేటర్లలో ఎప్పుడు విడుదలవుతుందనేది ఇంకా స్పష్టంగా తెలియదు, కానీ అక్టోబరులో రీ-రిలీజ్ అయ్యే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది.

## గృహహింస కేసు..
### హైకోర్టులో హన్సికకు చుక్కెదురు



నటి హన్సిక కు బాంబే హైకోర్టులో చుక్కెదురైంది. గృహహింస కేసుకు సంబంధించి ఆమె దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సోదరుడి భార్య ఫిర్యాదుతో హన్సికతో సహా ఆమె తల్లిపై గతంలో కేసు నమోదైన సంగతి తెలిసిందే.హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ.. టీవీ నటి ముస్కాన్ జేమ్స్‌ను 2020లో వివాహం చేసుకున్నారు. కొన్ని కారణాల వల్ల 2022లో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో హన్సిక సహా సోదరుడు ప్రశాంత్, తల్లి జ్యోతిలపై ముస్కాన్ గృహ హింస చట్టం కింద ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో హన్సిక, జ్యోతిలకు ముంబయి సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తమపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హన్సిక, ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,సెప్టెంబర్ 12.2025

# సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత నాణ్యత గడువు తేది ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మందుల నిల్వ రాకులు బరువైన



బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు

స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు

కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి ప్రతి రోగికి అవసరమైనఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద ఫార్మసిస్ట్ అధికారి రామచందర్ సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పంది పంపుల చింత రేవు వాగు పై నాలుగు కోట్ల రూపాయలతో నుతనంగా బ్రిడ్జి మంజూరు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచినపల్లికొయగూడంగ్రామల మధ్య ప్రవహిస్తున్న పంది పంపుల చింత రేవు వాగు పై నాలుగు కోట్ల రూపాయలతో నుతనంగా బ్రిడ్జి మంజూరు చేయించిచేసినఇల్లందునియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కి వారి సొదరుడు కోరం సురేందర్ గారికి కాచినపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరూ ఈరోజు కిష్టాపురం గ్రామంలో ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపి సంతోషం వ్యక్తం చేసిన ఈ రెండు గ్రామాల ప్రజలు ఇచ్చిన మాటలు నెరవేర్చారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శిక రాజు మాట్లాడుతూ మా గ్రామలకీ బ్రీడ్జి తేచ్చుకొవడం మాకు సంతోషంగా ఉంది ప్రజల అందరి తరపున ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు మా 70 ఏళ్ల కాలని నెరవేర్చినందుకు రైతులు యొక్క బాధలు నేరవెర్చినందుకుఎమ్మెల్యే కి అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా అండగా ఉంటామని గ్రామస్తులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పర్శిక రాజు గుగులొత్ సొమ్లు బానొత్ రాంబాబు ఇరుప వెంకటేశ్వర్లు తాటి స్వామి ఇరుప కోటయ్య ఇరుప సమ్మయ్య ఇరుప పొట్టయ్య కొట్టెం వెంకటయ్య చింత బాటయ సురబాక చంద్రు పర్షిక రాము బచ్చల వెంకటేష్ సురబక శ్రీకాంత్ వెప వెంకన్న సురబాక బాబు తాటి లక్ష్మీనారాయణ ఎస్.కె సఫ్ కొట్టెం రవి గుగులొత్ మెహన్ ముతి గణేష్ నునవత్ కిషన్ తాటి క్రిష్ణ సరబాక నరేష్ ఇరుప కమలాకర్ ఇరుప కరుణకర్ కొట్టేం సంతొషం నునవత్ సర్దార్ చిలుముల సుబ్బు ప్రజలు నాయకులు గ్రామాల పెద్దలు దొరలు పటేలు తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం

**మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

ఈరోజు మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి సొసైటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు హాజరయ్యారు. ఆయన్ను ఆసుపత్రి సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు.

ఆయన మాట్లాడుతూ:

ఆసుపత్రిలో వచ్చే రోగుల సంఖ్య అధికంగా ఉండటంతో సిబ్బంది కొరత తీవ్రమైందని, నర్సులు, సపోర్టింగ్ సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బంది నియామకం అత్యవసరమని అభిప్రాయపడ్డారు.

బయోమెడికల్ వేస్ట్ నిర్వహణకు బిల్లుల చెల్లింపులు, బోరు వెల్ మరమ్మతులు, నీటి సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఇటీవల మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గారు ఆసుపత్రిని సందర్శించి మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

గత సమావేశంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాల పురోగతి:

రోగుల సౌలభ్యార్థం లిఫ్ట్ మరమ్మతు



వైద్య పరికరాల ఏర్పాటు

ఆపరేషన్ థియేటర్ మోడిఫికేషన్, సివిల్ వర్క్స్

ఆర్.ఓ.ఆర్. ప్లాంట్ ఏర్పాటు

సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు

మెకానైజ్డ్ లాండ్రీ సౌకర్యం

రక్త బ్యాంకు ఏర్పాటుకు చర్యలు

తెలంగాణ డయాగ్నస్టిక్స్ టీ–హబ్

ముఖ్య సూచనలు & భవిష్యత్ ప్రణాళికలు:

ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణను మరింత మెరుగుపర్చే విధానాలు

మురికివాడలలో కమ్యూనిటీ మెడిసిన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహణ

“సదరం” సర్టిఫికేట్ అవసరమయ్యే రోగుల కోసం ప్రత్యేక సిబ్బంది నియామకం

ఆసుపత్రి ప్రాంగణంలో వీధి కుక్కల నివారణ

లయన్స్ క్లబ్ సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి

ఆసుపత్రి శుభ్రత కోసం ప్రత్యేక చర్యలు

ల్యాబ్ సదుపాయాల మెరుగుదల, ఏసీలు, జనరేటర్ల నిర్వహణ

బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో వచ్చే రోగుల కోసం ప్రత్యేక కౌంటర్లు

మందుల కొరత లేకుండా చర్యలు

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గీత, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మల్కాజ్ గిరి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత, A.O డాక్టర్ సంగీత్ కుమార్, ఆర్ఎంవో శివ కిరణ్,

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాధా ప్రిన్సిపల్ మహాలక్ష్మి ,ఆర్ఎంవో పల్లవి ,హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్రనాథ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎం బేగ్, లయన్స్ క్లబ్ సభ్యుడు దొంతి శ్రీనివాస్, మహిళా సంఘాల ప్రతినిధి స్వప్న, బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, బద్దం హేమంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పరమేష్, శివ గౌడ్, ఉపేందర్, హేమంత్ పటేల్, శ్రీనివాస్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, నవాబ్, దినేష్, వాసు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం : యార్లగడ్డ



**గన్నవరం : నియోజకవర్గం( జనసముద్రం న్యూస్)**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. తెలుగు ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ప్రతిసారి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి వారికి తగు సాయం చేశారని గుర్తుచేశారు. తండ్రి బాటలోనే తనయుడు లోకేష్ పయనిస్తూ నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా మన రాష్ట్రానికి రప్పించడంలో లోకేష్ చేసిన కృషి మరువలేనిది అన్నారు.

నేపాల్ లోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలనుసురక్షితంగావారి స్వస్థలాలకు చేర్చేందుకు గత రెండు రోజులుగా లోకేష్ పడుతున్న తపన అభినందనీయమన్నారు. నేపాల్ లో తెలుగువారు చిక్కుకుపోయారన్న సమాచారం అందుకున్న వెంటనే అనంతపురం పర్యటనను సైతం రద్దు చేసుకొన్న లోకేష్ బుధవారం ఉదయాన్నే సచివాలయంలోని రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయ చర్యలను వేగవంతం చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నేపాల్ లో చిక్కుకున్న 215 మంది తెలుగు వారికి తాగునీరు, ఆహారం అందించేలా కృషి చేశారని చెప్పారు. మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో కాంబోడియాలో చిక్కుకున్న మీసాల ఆదిబాబును రక్షించి మన రాష్ట్రానికి రప్పించడంలోనూ లోకేష్ కృషి అభినందనీయమని యార్లగడ్డ ప్రశంసించారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తరాఖండ్ వరదల్లోచిక్కుకుపోయినతెలుగువారినితీసుకురావడం లోనూ,గల్ఫ్‌లోచిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించడంలోనూ చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని అదే రీతిగా లోకేష్ తెలుగు ప్రజల పాలిట ఆపద్బాంధవుడుగా నిలిచారని యార్లగడ్డ ప్రశంసల వర్షం కురిపించారు. 215 మంది నేపాల్ లో చిక్కుకుపోతే ప్రతిపక్ష పార్టీ నాయకుడుజగన్మోహన్‌రెడ్డికనీసంస్పందించకపోవడం శోచనీయమన్నారు.

# నూతన ఎంపీడీఓ బి పరిపూర్ణ అరుంధతి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

రాయచోటి నూతన ఎంపీడీఓగా బి పరిపూర్ణ అరుంధతి గురువారం పదవి బాధ్యత లు తీసుకోన్నారు. గతంలోకడప జిల్లా ముద్దనూరులో ఎవో గా పనిచేశారు. సాధారణ ప్రమోసాలా భాగంగాఎంపీడీఓ గా రాయచోటి కార్యాలంలో బాధ్యత లు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మండలం లో అన్నీ గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎలాంటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోటమని తెలిపారు.



# దమ్మపేట మండల కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ లంబాడీల ఆత్మగౌరవం అని దెబ్బతిస్తే సహించడం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీగా తరలివచ్చిన లంబాడీలు సెప్టెంబర్ 14 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే లంబాడీల ఆత్మ గౌరవం ర్యాలీ నీ జయప్రదం చేయాలి అని తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత గురువారం నాగుపల్లి నుండి దమ్మపేట మండల కేంద్రం వరకు లంబాడీల భారీ ప్రదర్శన ర్యాలీ తెల్లం వెంకట్రావు సోయం బాపూరావు లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు సుప్రీంకోర్టు లంబాడీలపై దాఖలైన కేసుకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించి ఈ సందర్భంగా లంబాడి నాయకులు మాట్లాడుతూ లంబాడీలు రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్ ట్రైబల్ గా ఎస్టీలుగా గుర్తించబడ్డారని బద్దారని అన్నదమ్ములఉన్న గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ రాజకీయ లబ్ధికోసం ఏజెన్సీలో GO No.3 5 వ షెడ్యూల్డ్ 1/70 పెస చట్టాలు పాలకులు అగ్రవర్ణాలు కాలరాస్తూ ఉంటే రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్యేగా నియమకమైన తెల్లం వెంకటరావు రాజ్యాంగానికి వ్యతిరేకంగా గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో ప్రశ్నించడం మాని లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు ఆదివారం సెప్టెంబర్ 14న



కొత్తగూడెం లో జరిగే కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ న్యాయవాది లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ దమ్మపేట మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్ శ్రీను నాయక్ వీరు నాయక్ మోహన్ నాయక్ కేశవ్ నాయక్ భాస్కర్ రావు నాయక్ ఈ శ్రీనివాసరావు పెంటి సర్వేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ సర్వే తో తేటతెల్లం కానున్న అన్నపూర్ణ సొసైటీ వివాదం



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

మల్కాజిగిరి:– గౌతమ్ నగర్ డివిజన్ (141):

అన్నపూర్ణ సొసైటీ భూవివాదాలపై నిజానిజాలు వెలుగులోకి తేవాలని మల్కాజ్గిరి 141వ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ**

లేఅవుట్ ప్రకారం 8 ఎకరాలు మాత్రమే ఉండాల్సిన సొసైటీ 10 ఎకరాలుగా ఎలా మారిందన్న దానిపై సభ్యులు సమాధానం చెప్పాల్సి ఉందని ప్రశ్నించారు.

కొంతమంది కావాలని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, ప్లాట్లను రోడ్లుగా చూపిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తూ, కొన్ని వర్గాలు రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు.

నిజాయితీ ఉంటే ఆరోపణలు చేస్తున్న వారు అధికారులతో కలిసి సొసైటీని ప్రత్యక్షంగా పరిశీలించి, వాస్తవాలను మీడియా మరియు ప్రజల ముందుంచాలని సవాలు విసిరారు.

అక్రమంగా ఆక్రమించి అమ్ముకున్న ప్లాట్లకు కొంతమంది నాయకుల మద్దతు ఉండడం విచారకరమని అన్నారు.

అన్నపూర్ణ సొసైటీపై ఎలాంటి సందేహాలు లేకుండా నిజం వెలుగులోకి రావాలంటే కలెక్టర్, ఎమ్మెల్యే సహా సంబంధిత అధికారులు డిజిటల్ సర్వే చేయించాలనీ, సొసైటీని అపఖ్యాతిపాలు చేస్తున్న వారి అసలు రూపం బయటపెట్టాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు.

# గూడూరు మండలంలో యూరియా పంపిణీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

మహబూబాబాద్ జిల్లా గురువారం గూడూరు మండలంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న యూరియా పంపిణీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా గోడౌన్ లోని యూరియా నిల్వలను వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. క్యూ లైన్ లో ఉన్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి రైతులకు కలగవద్దని అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు చేయాలని పద్ధతి ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే



వెంటనే తెలియజేయాలని అన్నారు.

ఈ సందర్శనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగభావాని, వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

## మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ (సెప్టెంబర్ 11)**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారి కె.వి పవన్ కుమార్ కథనం ప్రకారం తేది: 10 సెప్టెంబర్ 2025 రోజున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు 084926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసి ఐ డి ఓ సి లోని సిబ్బందికి వాట్సప్ మెసేజ్ లు చేసినారని, ఈ చర్య వలన జిల్లా పరిపాలనా విధానానికి ఇబ్బందికరంగా ఉంటుందని,084926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.వి పవన్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది.

# టిడిపి కార్యకర్త మృతికి నివాళులర్పించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

రామాపురం మండలం రాచపల్లి గ్రామం వడ్డిపల్లికి చెందిన నాగేంద్ర మృతి చెందడం తెలుసుకొని నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ “మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి” గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారి కుటుంబానికి మండిపల్లి కుటుంబం నుంచి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు ఉంటాయని వారికి భరోసా ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....



# ఘనంగా ఎంపి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు..!!

**-సాయిబాబా గుడిలో.. "ఎంపీ మిథున్ రెడ్డి" గోత్రనామాలతో అభిషేకం చేయించిన వైసిపి రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు "తల్లెం భరత్ కుమార్ రెడ్డి"..!!**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 11 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలపరిధిలం అనంతరాజంపేట గ్రామంలోని సాయిబాబా ఆలయంలో గురువారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సాయిబాబాకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేశారు అనంతరం భారీ కేక్ కట్ చేసి ఎంపీ మిథున్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు



ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటిసి రత్నమ్మ, ఎంపిటిసి మల్లి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు హరిక్రిష్ణ రెడ్డి, మాధవరం పోడు సర్పంచ్ క్రిష్ణరెడ్డి,రాఘవరాజు పురం సర్పంచ్ రమణ, జిల్లా కోప్షన్ సభ్యులు అన్వర్ బాషా అనంత రాజంపేట మణి, షేఫీ, కోడూరు ఉపసర్పంచ్ తోట సాయి, రఫ్, కరీముల్లా, పవన్, ఇర్ఫాన్, మణి, అజం, శ్రీను, గుణిశెట్టి రమేష్ తదితరులు

# క్రీడలను ప్రోత్సాహిస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు: విజయ్ గోగులమూడి





విజయవాడ,(జనసముద్రం న్యూస్ )

కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ జూనియర్ బాల, బాలికల జట్ల ఎంపికలు బుధవారం సాయంత్రం టీ జిప్ క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించినట్టు కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కుమార్ గోగులమూడి తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి 3 శాతం క్రీడా కోటకు వర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేసి క్రీడలను క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎంపికలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది ఎన్టీఆర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కొక్కిరిగడ్డ స్టాలిన్ పాల్గొన్నారు. అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ కుటుంబాల క్రీడా దినదినాభివృద్ధి చెందుతుందని భవిష్యత్తులో షూటింగ్ హాల్ క్రీడకు కూడా బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇక్కడ ఎంపికైన బాల బాలికలు ఈనెల 13 14 తేదీలలో నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెంలో జరగబోయే ఎనిమిదవ రాష్ట్రస్థాయి షూటింగ్ హాల్ పోటీలలో జిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా షూటింగ్ హాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పోకతోట శివకృష్ణ, కోశాధికారి నసీమా, ఈసీ మెంబర్ పోల్కొండ జ్యోతి కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ్, గౌస్య, భాగ్యరాజు, అబ్దుల్, పవన్, రత్న శేఖర్, ఖమర్ బాషా, షైక్ ఆశ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

దొనకొండలో సెప్టెంబర్ 11 జనసముద్రం :



మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో కరపత్రం ఆవిష్కరణ చేసిన నాయకుల సిఐటియు ప్రకాశం జిల్లా 13వ మహాసభలు నవంబరు 7,8,9 తేదీలలో దరిశిలో మొదటిసారిగా జరుగుతున్నాయని నియోజక వర్గంలోని ఉద్యోగ,కార్మిక,ప్రజలందరూ సహాకరించి జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు , దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అన్నారు. ఈరోజు దొనకొండ బస్టాండు సెంటర్ లో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ జిల్లాలో అసంఘటిత రంగం, స్కీం వర్కర్స్ కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వడం లేదని , రిటైర్ మెంటు బెనిఫిట్స్ , 8 గంటల పని విధానం, పి.ఎఫ్ , ఇ.ఎస్.ఐ , సంక్షేమ పథకాలు అమలు కోసం పోరాటాలు చేస్తుందని, బిల్డింగ్ , ముఠా , ఆటో , ఆశా, అంగన్ వాడీ రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమ్మెలు ఆందోళన, పోరాటాలు చేసి ప్రభుత్వాలతో ఒప్పందాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభలో సిఐటియు గత 3 సంవత్సరాల క్రితం జరిగిన మహాసభల నుంచి సిఐటియు చేసిన పోరాటాలను, ప్రభుత్వ విధానాలను, ప్రజలకు ఉపాధి అంశాలను చర్చించి సమిక్షించుకుని నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం , భౌవిషత్తు లో జరిగే కార్మిక , ఉద్యోగ సమస్యల పరిష్కరం కోసం జరిగే పోరాటాల రూపకల్పనకి దరిశి వేధిక ఆవుతుందని కార్యకర్తలందరూ ఐక్యంగా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దొనకొండ మండల నాయకులు కుందుర్తి చిన్న నరశింహులు, కర్నా హనుమయ్య , ఆంజనేయులు, ఉదయ్ కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

# 50 మంది బాధితులకు 27.18 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**- క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను అందించిన మంత్రి మండిపల్లి**

రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11 :

గురువారం రోజు సాయంత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకు గాను ఎంతో ఖర్చు చేసి నీసహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవుగా రాయచోటి నియోజకవర్గంనుండి 50 మంది లబ్ధిదారులకు 27.18 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. అలాగే ఇద్దరు$_{l0c}$బాధితులకురూ. 8.00 లక్షలు చెక్కులు అందించడం జరిగింది... ఈ సందర్భంగా బాధితులు సీఎం చంద్రబాబు కి మంత్రి రాంప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు..

# ఎర్ర సందనం స్మగ్లర్లకి చుక్కలు చూపిస్తున్న "ఆర్ ఎస్ ఎ ఎస్టి ఎఫ్" పోలీస్..!

**- సానిపాయి అటవీ ప్రాంతంలో 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం**
**- 15మంది స్మగ్లర్లు అరెస్ట్**
**- రెండు కార్లు సీజ్**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి
సెప్టెంబర్ 11 జనసముద్రం న్యూస్



అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం చెందిన సానిపాయ అటవీప్రాంతంలో 15 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, 15మంది స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి స్మగ్లింగ్ కు ఉపయోగించిన రెండు కార్లను సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ అన్నమయ్య జిల్లా సానిపాయ, వీరబల్లి ప్రాంతంలో కూంబింగ్ చేపట్టింది.

అప్పయ్యగారిపల్లి అటవీప్రాంతంలో చేరుకునే సరికి అక్కడ రెండు కార్లు కనిపించాయి. వాటిని సమీపించడంతో కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను కార్లలోకి లోడ్ చేస్తూ కనిపించారు. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టగా పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిని వెంబడించి 15మందిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీచేయగా15ఎర్రచందనందుంగలు లభించాయి. పట్టుబడిన వారిని అన్నమయ్య, చిత్తూరు, జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. వాహనాలు,

దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మార్కెట్ యాడ్ చైర్మన్ ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి, సత్య కుమార్ యాదవ్

## తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికే పదవులు వస్తున్నాయి.







రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11

గురువారం రోజు మధ్యాహ్నం పట్టణంలోని మాసాపేట మార్కెట్ యార్డ్ నందు జరిగిన రాయచోటి బోడేపల్లి రామప్రసాద్ రెడ్డి మరియు లక్కిరెడ్డిపల్లె ఎస్ ఎం డి షఫీ నాయక్ లు మార్కెట్ చైర్మన్లాగా మరియు మెంబర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలిసి పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే మూడు సంవత్సరాల్లో రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా బాబు జిల్లా కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అవినీతికి అధికారులు బలవుతున్నారు అని అన్నారు.. అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు రాంప్రసాద్ రెడ్డి అని తెలియజేశారు, కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కొనియాడారు ఇప్పటికే సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని ప్రజలు అంటున్నారని ఆయన అన్నాడు, విచ్చేసినటువంటి నాయకులకు కార్యకర్తలకు మహిళలకు ధన్యవాదాలు తెలియజేశారు ఏఎంసీ చైర్మన్లు బోడె రాంప్రసాద్ రెడ్డి, ఎస్ఎండి షఫీ నాయక్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి, మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు..

రైతులకు ఎటువంటి సమస్యలున్న వారికి న్యాయం చేస్తామని,ధాన్యాన్నిపంటలను ఇక్కడే అమ్ముకునేటట్లు చేస్తామని తెలియజేశారు ..

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు నాయకులు, ప్రజలు మండిపల్లె అభిమానులు పాల్గొన్నారు

# తెలుగుదేశం కార్యకర్త మార్కెట్ యార్డ్ చైర్మన్

**- రాముడన్న నాపైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను**
**- చైర్మన్ గా నా వంతు బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తాను**
**- లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎం డి షఫీ నాయక్**

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11





లక్కిరెడ్డిపల్లి మండలం లో టిడిపి కార్యకర్తగా ఉన్నటువంటి ఎస్ఎండి శఫీ నాయక్ మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఈరోజు ప్రమాణ స్వీకారం చేశాడు ఆయన 1995 నుండి టిడిపి కార్యకర్తగా కొనసాగుతూ ఆర్ఎంపీ డాక్టర్ గా వైద్యాన్ని అందిస్తూ లక్కిరెడ్డిపల్లి మండలంలోనిఅన్నిపల్లెల్లో ప్రజలకు సుపరిచితుడుగా ఉంటూ తనకు తోచిన సహాయాన్ని పేద ప్రజలకు చేసేవాడు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి కి తెలుగుదేశం టికెట్ ఇవ్వడం తో ఆయన గెలుపు కోసం తన వంతు ప్రయత్నం గా ఆయనతో ప్రయాణం చేశాడు పార్టీకి అసెంబ్లీ సీపీ నాయకులు చేసిన సేవలు అతన్ని గుర్తించి అధిష్టానం లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమించింది ఈరోజు రాయచోటి ప్రమాణ స్వీకారం లో నాయక్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుంచి లక్కిరెడ్డిపల్లి లో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఒక మైనార్టీ కుటుంబానికి ఇచ్చింది లేదు రాముడన్న ఒక పేద కుటుంబంలో పుట్టిన నాకు ఈ పదవిని ఇవ్వడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి అహర్నిశలు పనిచేస్తానని తెలియజేశాడు తెలుగుదేశంలో కార్యకర్తలే నాయకులుగా ఎదుగుతారనేదానికి నేనే ఒక ఉదాహరణ అని ఆయన తెలియజేశారు రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,కి మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,కి మౌర్యా రెడ్డికి, మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డికి లక్కిరెడ్డిపల్లిమండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ కునాకుకృతజ్ఞతలునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నాడు నాకు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రతి ఒక్క కార్యకర్తకునాయకునికిధన్యవాదాలుతెలియజేస్తున్నాను అన్నాడు

ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం, జనసేన,భాజాపా నాయకులు కార్యకర్తలు ప్రజలు, షఫీ నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సభ







చేవెళ్ళ నియోజకవర్గం షాబాద్ మండలం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11

షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల నాయకుల, కార్యకర్తలు, విస్తృత స్థాయి సమావేశంలో

మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు, మాజీ ఐపీఎస్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సార్, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి గారు. పాల్గొన్నారు

సబిత ఇంద్రారెడ్డి కెసిఆర్ పరిపాలన కోల్పోవడం తెలంగాణరాష్ట్ర ప్రజల దురదృష్టకరం అని పేర్కొన్న. ఏ ఎన్నికలు వచ్చినా, ఎప్పుడు వచ్చినా విజయం టీఆర్ఎస్ పార్టీదే" అని ధైర్యంగా ప్రకటించారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేయకుండా, పరిపాలన గాలికి వదిలేసి గాలి మాటలు చెప్తూ ప్రజలకి అరిచేతుల స్వర్గం చూపిస్తున్నారని స్థానిక సంస్థలు ఎన్నికలు పెట్టకుండా కాలం వృధా చేస్తున్నారని ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఒక వార్డ్ మెంబర్ కూడా గెలిచే స్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని ఎప్పుడు ఎక్కడ ఏ ఎలక్షన్ పెట్టిన కెసిఆర్ గారి హయాంలో బిఆర్ఎస్ పార్టీ విజయ దంకా ముగించబోతుందని సబితా ఇంద్రారెడ్డి గారు తెలిపారు

ఈ కార్యక్రమంలో షాబాద్ మండలానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల తో పాటు షాబాద్ లోని బి,ఆర్,ఎస్ నాయకులు షాబాద్ పిఏసిఎస్, దేవేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధ, యాదయ,హైతాబాద్ మాజీ సర్పంచ్ మల్లేష్, ఎండి శాన్ పాషా, బి,ఆర్,ఎస్ సీనియర్ నాయకులు కొండ సురేష్ గౌడ్, తదితర షాబాద్ మండల నాయకులు పాల్గొన్నారు

# రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి మండిపల్లి, మంత్రి సత్య కుమార్ యాదవ్

## మంత్రులకు, జిల్లా నాయకులకు ఘన స్వాగతం పలికిన హాస్పిటల్ సిబ్బంది & చైర్మన్




**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్11**

గురువారం రోజు ఉదయం పట్టణంలోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో కలిసి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజలో పాల్గొన్నారు... ఈ సందర్భంగా హాస్పిటల్ నందు రెండు నూతన అంబులెన్స్లను మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ హాస్పిటల్ ను మంత్రులు సందర్శించి రోగులకు అవసరమైన మందులను అందించాలని డాక్టర్లకు ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు భారీగా పాల్గొన్నారు..

# రాష్ట్రంలో యూరియా కొరత ఎక్కడ లేదు... రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ..


## స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.




**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

గురువారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ప్రభుత్వం అందించే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని కూటమి నాయకులను కోరారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

# 31వ వార్డు లో పిచ్చిమొక్కలు తొలగింపు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 11**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 31వ వార్డ్ లో పిచ్చిమొక్కలు బాగా పెరిగి రోడ్ల మీదకు పాములు వస్తుండటంతో మునిసిపల్ సిబ్బంది సహాయంతో సచివాలయం ఉద్యోగి రాణి మేడమ్ సమక్షంలో జేసీబీ తో మొక్కలను తొలగించడం జరిగింది. దీంతో వార్డు వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చెస్ పోటీలకు పందలపాక విద్యార్థులు

**జనసముద్రంన్యూస్: బిక్కవోలు, సెప్టెంబర్: 11**



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గంబిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు బుధవారం ఎస్కేవీటి డిగ్రీ కళాశాల రాజమండ్రి నందు జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 చెస్ క్రీడ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పందలపాక పాఠశాలకు చెందిన జి విమల శ్రీ ఫస్ట్,ఎం పి సి పి లీల స్వాతి పదవ తరగతి విద్యార్థిని త్వరలో జరిగే ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు.విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజారెడ్డిని అభినందించారు,ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉన్నత స్థానానికి వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతుందని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కూడా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యువ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని,రాష్ట్రస్థాయి పోటీలకు పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగాఉందని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు,అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరి రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పంపన వీర సత్యనారాయణ,కళాశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగబాబు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,గ్రామస్తులు,నాయకులు,విద్యార్థిని విద్యార్థులు అభినందించారు..

# వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శిగా చింతా సునీల్ రెడ్డి నియామకం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, సెప్టెంబర్:11**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం:వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ (ఐటీ విభాగం) రాష్ట్ర కార్యదర్శిగా అనపర్తి నియోజకవర్గం, అనపర్తి మండలం, రామవరం గ్రామానికి చెందిన చింతా సూర్యనారాయణ రెడ్డి (సునీల్ రెడ్డి)ను పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ నియామకంపై అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్పందిస్తూ పార్టీ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సునీల్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనపర్తి నియోజకవర్గంలోని పలువురు వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు సునీల్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ తనాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ఐటీవింగ్ విభాగం సెక్రటరీగా నియమించిన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అనపర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి, స్టేట్ ఐటీ వింగ్ అధ్యక్షులు పోతంశెట్టి సునీల్ కి, ఉపాధ్యక్షులు హరీఫ్ కి మరియు తనకు వెన్నుదలుగా నిలిచిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ,పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు

# మాచర్ల లోని కె.జి.బి.వి జూనియర్ కాలేజీ నందు జరిగిన ఐఈసి వారి అవగాహన కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 11.**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో రెండు నెలల పాటు జరుగుతున్న ఐఈసీ ప్రచార కార్యక్రమంలో భాగంగా, 11.9.2025 అనగా గురువారం రోజు మాచర్ల పట్టణంలోని కె.జి.బి.వి జూనియర్ కాలేజీ నందు అవగాహన సమావేశం నిర్వహించారు. ఎనిమిది అంశాలలో భాగంగా ఐదవ అంశమైన "హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణలో లైంగిక వ్యాధుల (యస్ టి ఐ) నివారణ మరియు చికిత్స" పై విస్తృతంగా చర్చ జరిగింది.

ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ వ్యాప్తి మార్గాలు, వ్యాపించని మార్గాలు వివరించి సమాజంలో ఉన్న అపోహలను తొలగించారు. చేతులు కలపడం, భోజనంపంచుకోవడం,దోమలుకాటు, వంటివాటితో హెచ్ఐవీవ్యాప్తిచెందదని స్పష్టతనిచ్చారు. యస్.టి.ఐ ప్రివెన్షన్, మరియు ట్రీట్మెంట్ ముఖ్యాంశాలు, లైంగిక వ్యాధులు, (యస్.టి.ఐ) చికిత్స



చేయనట్లయితే హెచ్ఐవీ వ్యాప్తి ప్రమాదం ఎక్కువ అవుతుంది. ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం. యస్.టీ.ఐ లు పూర్తి స్థాయిలో చికిత్స చేయదగినవే, కానీ డాక్టర్ సూచించిన కోర్సు పూర్తిగా తీసుకోవాలి. ప్రభుత్వం ఉచితంగా యస్.టి.ఐ మరియు హెచ్ఐవి పరీక్షలు, చికిత్స అందిస్తోంది.

ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులలో అవగాహన పెంచి సమాజంలో ఉన్న అపహాస్యం, భయం తగ్గించడం ద్వారా మరింత మంది ముందుకు రావడం సాధ్యం అని తెలియజేశారు. హెచ్ఐవీ నివారణకు సూచించిన ముఖ్యమైన చర్యలు, సురక్షిత లైంగిక ప్రవర్తన పాటించడం మరియు కండోమ్ వినియోగం. పరిశీలించిన రక్తం మరియు రక్త ఉత్పత్తులను మాత్రమే వాడడం, శుభ్రమైన లేదా క్రొత్త సూదులతోనే ఇంజెక్షన్లు తీసుకోవడం, గర్భిణీ స్త్రీలు వైద్యుల సూచనల మేరకు హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవడం. ఈ కార్యక్రమంలో రీడ్స్ స్వచ్ఛంద సంస్థ, అవుట్రీచ్ వర్కర్లు రమాదేవి, మౌలాబి,పీర్ ఎడ్యుకేటర్ మస్తాన్ బి పాల్గొన్నారు. కె. జి.బి.వి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కవిత, లెక్చరర్రోహిణి,కరుణ,పూర్ణిమ, చందన సహకారంతో ఈకార్యక్రమంవిజయవంతంగా నిర్వహించబడిందని తెలియజేశారు.

# చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామం లోనాటు సార తయారీ పై దాడులు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**
**చింతలపూడి ప్రతినిధి**

డే.కమిషన్ ర్ ప్రొహిబీష న్ ఎక్సైజ్ ఏలూరు మరియు లాస్ట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబీషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు వారి ఆదేశాల మేరకు, సిహెచ్ అజయ్ కుమార్ సింగ్ అసిస్టెంట్ ప్రొ ఎక్సైజ్ సూపరెంటెంట్,ఎన్ఫోర్స్మెంట్, ఏలూరు వారి ఆధ్వర్యంలో యాక్షన్ ప్లాన్ లో భాగంగా చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామం లోనాటు సార తయారీ అమ్మకాలు నిల్వలపై దాడులు జరిపి .

ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి పది లీటర్లు నాటు సారాయిని, స్వాధీన పరుచుకున్నారు.. టీ నర్సాపురం మండలం టీ నర్సాపురం గ్రామంలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి ఆమె వద్ద నుండి రెండు లీటర్ల నాటుసారయి ని పట్టు కున్నాం సప్లై దారుని పై కూడా కేసు నమోదు...

పట్టుబడ్డ వ్యక్తుల యొక్క పేర్లు వివరములు

1.వడిత్య. దావీదు రాజు తండ్రి భద్ర రావు, నాగిరెడ్డిగూడెం



2.భూక్యా. జ్యోతి భర్త లేటు ప్రభాకర్ రావు నాగిరెడ్డిగూడెం

3. నూతి సత్యవతి భర్త పోతురాజు మెట్టగూడెం టి నరసాపురం.

4. నూతి. లక్ష్మణ్ రావు S/Z దుర్గ రావు, టీ. నరసాపురం.

నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సారాయి తాగటం వల్ల అమ్మటం వలన రవాణా చేయటం వల్ల తయారు చేయటం వలన



జరిగే నష్టాలు వివరించి వారందరినీ సారాయిని గ్రామం నుండి తరిమివేయాలని సూచించిన అధికారులు.

ఈ దాడుల్లో ఏలూరుఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది, ఏలూరు ఈస్. టి. ఎఫ్,ఎస్ ఐ వారి సిబ్బంది

ఎస్సై భీమడోలు & సిబ్బంది ఏఎస్ఐ ఏలూరు వారి సిబ్బంది ఎస్సైలు చింతలపూడి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ మోడరన్ పెంటాతలన్ పోటీలలో సత్తా చాటిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు




**విజయవాడ (జనసముద్రం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్రాష్ట్రమాడ్రన్పెంటాతలాన్ క్రీడాకారులు సెప్టెంబర్ 4 వ తేది నుంచి 7 వరకు బీహార్ రాష్ట్రం లోని బీహాట్ నగరంలో జరిగిన తొమ్మిదవ జాతీయ లేజర్ రన్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు సత్తా చాటారని ఏపీ మోడరన్ కంట్రీ లైన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె కృష్ణా తెలిపారు. ఈ క్రింది తెలిపిన విధంగా క్రీడాకారులు పథకాలు సాధించారని అన్నారు.




అండర్ 9 బాలికల షైక్ ఆలియా రజత పథకం, అండర్ 11 బాలికల విభాగంలో జి సంజిని అనేలా రజత పథకం, బాలుర విభాగంలో పి యశ్వంత్ కాంస్య పథకం,

జూనియర్ విభాగంలో నరేంద్ర రజత పతకం, ప్రేమ్ చంద్ కాంస్య పతకం సాధించారని అన్నారు. అలాగే

40 సంవత్సరాలు భయపడిన వారిలో జి వరహాలు బాబు బంగారు పతకం, 50ప్లస్ విభాగంలో శ్రీనివాస్ నాయక్ (ఏపీ పోలీస్) బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. జట్టు విభాగంలో అండర్ 9మిక్స్ రాహుల్ కన్నా, వర్షిత రెడ్డికాంస్య, అండర్ 17 విభాగంలో సీ హెచ్ దీపక్, చైతన్యకుమార్, జస్వంత్ కాంస్య, సీనియర్ పురుషుల జట్టు గట్టు పవన్ కళ్యాణ్, వరుణ్ కుమార్, హేమ తేజ రజత పతకం, ఉమెన్స్ విభాగంలో కె చరణ్, సబితా, నాగలక్ష్మిపతకాలు సాధించారని మీడియకి తెలిపారు. ఈ సందర్భంగా పథకాలు సాధించి విజేతలుగా నిలిచిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ మోడరన్ పెంటలాన్ సంఘ అధ్యక్షులు ఉజ్వల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జట్టుకి శిక్షకులుగా వ్యవహరించిన కే కృష్ణ, జి సాంబశివరావు లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఉజ్వల నాగేంద్ర ప్రసాద్, కోటపాటి హరిబాబు ,కార్యదర్శి.డాక్టర్ కే మోనికా లు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం శారదా జ్యోతి కి ఘనసత్కారం



**జనసముద్రం న్యూస్: బిక్కవోలు సెప్టెంబర్:11**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం: ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం శారదా జ్యోతి ఎస్ ఎ బి ఎస్ కి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లపల్లి నందు పప్పు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘనంగా సత్కార సభ నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు పీ శ్రీనివాస రెడ్డి అవార్డు గ్రహీత అయినటువంటి ఎం శారదా జ్యోతి సేవా తత్పరతను పర్యావరణ పరిరక్షణ కు ఆమె చేసిన కృషిని కొనియాడారు. మండల పరిషత్ ప్రెసిడెంట్ శ్రీమతి తేతలి సుమా సూర్య చంద్ర అవార్డు గ్రహీత శారదా జ్యోతికి శుభాకాంక్షలు తెలియజేసి మరిన్ని అవార్డులు ఆమె తీసుకోవాలని ఆకాం క్షించారు, వృత్తులన్నింటిలోనూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని దేశ భవిష్యత్తు తరగతిగదిలోనేరూపుదిద్దుకుంటుందనితెలియజేసినారు. శారద జ్యోతి వారి సేవా కాలంలో మరిన్ని అవార్డులు పొందాలని తెలియజేశారు.

ఈ సన్మాన సభ కు ఇల్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడుతణుకుశ్రీధర్,రంగాపురం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కానాటి అప్పలస్వామి, పంచాయితీ సెక్రటరీవంశీ,స్టాఫ్సెక్రటరీతమలంపూడి ఈశ్వరరెడ్డి ,బిక్కవోలుమండల ఎస్ టి యుఅధ్యక్షుడు నాగసూరి లక్ష్మీనారాయణ,యుటిఎఫ్ అధ్యక్షుడు సిహెచ్ గోవింద్,విద్యాకమిటీసభ్యులుమరియుఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# చమర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**రాజంపేట నియోజకవర్గం**
**సెప్టెంబర్ 11 జన సముద్రం న్యూస్.**

రాజంపేటబీ రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయని చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి నిర్ణీత సమయంలో వారి అవసరాలకు అనుగుణంగా , వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కున్న బాధితులకు చేయూత అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందిన వారు గుంటూరు భాగ్యమ్మ 66804,పేరూరు కృష్ణయ్య 153930, షేక్ సర్దార్ భాష 77063, సిగొల్ల వెంకటసుబ్బయ్య 22114, చమర్తి సునీత 41112, గుడారు వెంకట మనోహర్ 40125, చింతకుంట వెంకటసుబ్బమ్మ 40000, కొంగని శ్రీనివాసులు 40000, అమ్మినేని లక్ష్మమ్మ 52284, ఏ రమేష్ 155302, పాలేటి పాపయ్య32500, బిట్టా దేవమ్మ37205, లేబాక మల్లేశ్వరి42378, రెబ్బ బాలకృష్ణ25000 రూపాయలను ముఖ్యమంత్రి



సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేశారు.

# స్థానికులకు అవకాశం ఇవ్వకపోతే అడ్డుకుంటాం:ఇబ్రహీంపట్నం లారీ అసోసియేషన్





**జనసముద్రం న్యూస్,ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11:**

బూడిద రవాణాను ప్రైవేట్ సంస్థకు ఇవ్వడం పై టీడీపీ కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి మణిరాజ్ (ఫణి ) అగ్రహం...

బూడిద రవాణాను ప్రవేటు సంస్థకు ఇవ్వడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, జెన్కో యాజమాన్యం మొండిగా వ్యవహారించి ప్రవేటు ఇస్తే బూడిద కాలుష్యంతో ఇబ్బందిపడే స్థానిక ట్యాంకర్, టిప్పర్ యజమానులతో కలిసి అడ్డుకుంటామని టీడీపీ కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి మణిరాజ్ (ఫణి ) హెచ్చరించారు. గురువారం పశ్చిమ ఇబ్రహీంట్నంలోని తన కార్యాలయంలో స్థానికులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ బూడిద కాలుష్యం వల్ల ఏంతో మంది ఇబ్బంది పడుతున్నామని, ముఖ్యంగా బూడిద చెరువుకు దగ్గర ఉన్న పశ్చిమ ఇబ్రహీంపట్నం ప్రజలు తీవ్ర కాలుష్య సమస్యతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఆదాయం ప్రైవేట్ సంస్థకి వెళ్తే అనారోగ్యాలు తాము భరించాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. బూడిద చెరువు ద్వారా బూడిద రవాణా చేస్తూ స్థానికంగా ఉన్న ఎన్నో కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని, ఇప్పుడు బూడిద రవాణా కాంట్రాక్ట్ ను ప్రవేట్ సంస్థకు అప్పగిస్తే తాము ఏ విధంగా బతకాలో చెప్పాలని కోరారు. స్థానికులకు అవకాశం కల్పించకుండా ప్రైవేట్ సంస్థ ద్వారా బూడిద రవాణా చేస్తే స్థానికులు, లోకల్ టిప్పర్, ట్యాంకర్ యజమానులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికైనా జెన్కో యాజమాన్యం తన వైఖరి మార్చుకొని స్థానికులకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.




# శ్రీవారి క్షేత్రంలో 15న కృష్ణాష్టమి వేడుకలు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఈనెల 15న అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు.

ఆరోజు ఆలయంలో స్వామివారికి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవల ను రద్దు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే 16న సాయంత్రం క్షేత్రంలో ఉట్టి పండగ, స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులు గమనించాలని ఆయన కోరారు.



# నిమ్మనపల్లి లో పోలీస్ బందోబస్త్ తో యూరియా పంపిణి





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నిమ్మనపల్లి, సెప్టెంబర్ 12:-**

నిమ్మనపల్లి మండలం లోని 5 పంచాయతీ లలోని రైతు సేవా కేంద్రాలలో పోలీస్ బందోబస్త్ తో రైతులకు ఒక్కొక్క బస్తా యూరియా పంపిణి చేసారు. యూరియా ఇస్తారన్న వార్త తెలియగానే రైతులు ఉదయం 5గంటలకే లైన్ లో నీలోచొని యూరియా కోసం పడిగాపులు కాసారు. ఎట్టకేలకు ఉదయం 10 గంటల నుంచి రైతుల నుంచి ఆధార్ మరియు 1బి తీసుకోని చాలిచాలని యూరియా పంపిణి చేసారు.

# ఘనంగా రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నిమ్మనపల్లి, సెప్టెంబర్ 12:**

నిమ్మనపల్లి మండలం స్థానిక బస్టాండ్ నందు నిమ్మనపల్లి మండల అధ్యక్షుడు కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి గారి ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. మండల సీనియర్ నాయకులు పెద్దిరెడ్డిమిథున్ రెడ్డి గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో మరెన్నో ఆనందకరమైన జన్మదిన వేడుకలు జరుపుకోవాలని. అక్రమ మద్యం కేసు నుండి కడిగిన ముత్యంలా బయటకి రావాలని ఆ భగవంతుడిని మనసారా ప్రార్థిస్తున్నాము..

ంఈ కార్యక్రమంలో జడ్పిటిసి లో ఎంపీటీసీలు సర్పంచులు మాజీ సర్పంచ్లు అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కమిటీ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు అధికారులు


**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

నూతనముగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ వారి నివాసంలో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపి న గోపాలపురం చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు ,ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ,ద్వారకాతిరుమల ఎంపీడీవో ప్రకాష్ ,మండల పంచాయతీరాజ్ ఏ ఈ వెంకటేశ్వరరావు,మండలంలోనిఅన్నిగ్రామాలపంచాయతీ కార్యదర్శులు మరియు పార్టీ నాయకులు నాదెళ్ల



వెంకటేశ్వరరావుపాతూరి సహొదయ తదితరులున్నారు.

# స్కూల్ కి వెళ్తున్న బాలిక పై దాడి కి ప్రయత్నించిన వీధి కుక్కలు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 11 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకా తిరుమల లో వీధి కుక్కల గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజల మీదకు దాడికి ప్రయత్నిస్తున్నాయి. రాణిచిన్నయమ్మారావు పేటలో వీధి కుక్కలు గురువారం ఉదయాన్నే స్కూల్ కి వెళ్తున్న సమయంలో అది వెంట పడడంతో,బాలిక కేకలు వేస్తూ పరుగులు తీసింది . ఆమె తల్లి వెంటనే అప్రమత్తమై బాలికలు దగ్గరకు తీసుకుంది. దాంతో ఆ కుక్కలు వెనక్కి వెళ్ళిపోయాయి చిన్నపిల్లలపై వీధి కుక్కల దాడులు ఎక్కువైనా విషయం తెలిసిందే దాంతో ఈ ఘటన స్థానికులకు ఉలిక్కిపడేలా చేసింది. సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడాలని నివారణకు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# మదనపల్లి లో రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 11:**

మదనపల్లి లో రాజంపేట ఎంపీ పీవీ మీదున్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు దేశాయ్ తిప్పారెడ్డి మరియు నిస్సార్ అహ్మద్ మున్సిపల్ చైర్మన్ గారి నాయకత్వంలో ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు మరియు రక్తదాన శిబిరాలు జరిపారు. ఇందులో వైఎస్ఆర్సిపి శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఒక మాటలో చెప్పాలంటే మదనపల్లె వైఎస్ఆర్సిపి శ్రేణులలో పండగ వాతావరణం కనపడింది. అందరూ లేనిమద్యంకేసులోత్వరగాబయటపడాలనిదేవాలయాలలో, మసీదులలో, చర్చ్ లలో ప్రార్ధన లు చేసారు.

ఈ కార్యక్రమం లో నిస్సార్ అహ్మద్ గారు మిథున్ రెడ్డి గారి మదనపల్లి అభివృద్ధి కి చేసిన కృషిని కొనియాడారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram